
సిరిసిల్లకల్లరల్: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సీనియర్ సిటిజన్లు


వేములవాడ కోర్టులో జెండా వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అజయ్‌కుమార్ జాదవ్, చిత్రంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, అడ్వకెట్లు, కోర్టు సిబ్బంది


డెన్మార్క్‌లో వేడుకలు జరుపుకుంటున్న భారతీయులు


వేములవాడలో బీజేపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

ఘనంగా.. తిరంగా..

స్వాతంత్య్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడన జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థుల ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలతో ర్యాలీలు చేపట్టారు. దివ్యాంగుల సంక్షేమ సమితి, స్వచ్ఛంద సంస్థలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, కార్యాలయాలు, కుల సంఘాల్లో వేడుకలను నిర్వహించారు. అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


ముస్తాబాద్‌లో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సురేశ్


పోతుగల్‌లో జెండా ఎగరేస్తున్న చైర్మన్ బాపురావు


వేములవాడ రాజన్న ఆలయంలో జెండా వందనం చేస్తున్న ఈవో రాధాబాయి


బోయినపల్లి: జెండా వందనం చేస్తున్న ఎస్సై రాజకుమార్


ఇల్లంతకుంట: తహసీల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన తహసీల్దార్ ఎంఏ ఫరూక్


సిరిసిల్లటౌన్: ప్రెస్ క్లబ్‌లో జెండా వందనం చేస్తున్న జర్నలిస్టులు


రుద్రంగి తహసీల్ కార్యాలయంలో..


వేములవాడరూరల్: భవిత సెంటర్‌లో..


గంభీరావుపేట: జెండా వందనం చేస్తున్న నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు


వేములవాడఅర్బన్: జెండా ఎగరేస్తున్న ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి


తంగళ్లపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు


సిరిసిల్లటౌన్: బీజేపీ జిల్లా కార్యాలయంలో వేడుకల్లో అధ్యక్షుడు గోపి తదితరులు


వీర్నపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ ముక్తార్ పాషా


సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు


మల్యాల ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు


కోనరావుపేటలో వేషధారణలో విద్యార్థులు


రాధాబాయి, ఎస్‌డీసీ/ఈవో, ఎస్‌ఆర్‌ఆర్ టెంపుల్

వెంకటేశ్వర్లు, ఆర్డీవో, సిరిసిల్ల

శేషాద్రి, డీఆర్‌డీవో

వినోద్, జెడ్పీ సీఈవో

ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాలు

సిరిసిల్ల అర్బన్: సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ, జిల్లా ఎస్పీ మహేశ్ బి గీతేతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశంస పత్రాలను అందజేశారు.


రవీందర్‌రెడ్డి, వెటర్నరీ అధికారి

అఫ్జల్ బేగం, డీపీవో


లక్ష్మిరాజం, డీడబ్ల్యూవో

కిశోర్, ఈఈ, ఇరిగేషన్

రజిత, జిల్లా వైద్యాధికారిణి

రాందాస్, జిల్లా క్రీడల అధికారి

శ్రీనివాస్, జిల్లా ఆడిట్ అధికారి


షెరోఫ్టీన్, జిల్లా పంచాయతీ అధికారి

సౌజన్య, జిల్లా ఫిషరీష్ అధికారి

అవినాశ్, వేములవాడ, మున్సిపల్ కమిషనర్

అన్సార్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి

మల్లికార్జున్, ఎల్‌డీఎం



రజిత, డీఎం, సివిల్ సప్లయ్

సురేందర్‌రెడ్డి, ఈఈ, పీఆర్

కిష్టస్వామి, ఐకేపీ కోఆర్డినేటర్

శంకర్, పీడీ, హౌసింగ్

సిరిసిల్ల పట్టణ ఇన్స్‌పెక్టర్ కృష్ణ


ఆర్‌ఐ అడ్మిన్ రమేశ్

సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి

వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్

టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ నటేశ్

ఎస్‌ఐ శ్రీకాంత్


ఎస్‌ఐ ప్రశాంత్‌రెడ్డి

ఆర్ఎస్ఐ శ్రావణ్‌యాదవ్

ఆర్ఎస్ఐ దిలీప్

ఆర్ఎస్ఐ జునైద్

రమేశ్, ఎస్పీ పీఆర్వో


జెండా ఎగరేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

విప్ ప్రాధాన్యం చందుర్తికే..

చందుర్తి(వేములవాడ): కన్న తల్లిని.. పుట్టిన పెరిగిన గ్రామానికి ఎంత ఎత్తుకు ఎదిగినా మరవొద్దన్న నానుడికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిదర్శనంగా నిలుస్తున్నారు. పుట్టి పెరిగిన గ్రామం రుద్రంగి అయినా.. రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిన చందుర్తిని మరవలేదని చెప్పడానికి స్వాతంత్య్ర వేడుకల్లో శుక్రవారం జాతీయ జెండాను ఎగరేశారు. 1995లో చందుర్తి జెడ్పీటీసీగా ఎంపికైన నుంచి ఇక్కడే జెండాను ఆవిష్కరిస్తున్నారు. ప్రభుత్వ విప్‌గా చందుర్తి మండల కేంద్రంలోనే జెండా ఆవిష్కరించి.. సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి హోదాలో అక్కడా జెండా ఎగరేశారు. అనంతరం జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

క్లుప్తంగా

పెద్దమ్మ తల్లి.. సల్లంగ చూడు..



ముస్తాబాద్: పెద్దమ్మ ఆలయంలో ముదిరాజ్ సంఘం-2 ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. వానలు కురిసి పంటలు పండాలని, పిల్లాపాపలను సల్లంగ చూడాలని వేడుకున్నారు. మంగళ హారతులు పట్టారు. అన్నదానం చేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పుల్లూరి రవి, నాయకులు కట్ట నర్సింలు, దేవేందర్, రంజానీ వెంకటేశ్, ఆకుల శ్రీశైలం, పుల్లూరి శ్రీను, రమేశ్, శంకరయ్య, నరేశ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

టీవీ వితరణ



వీర్నపల్లి: గర్జనపల్లి గ్రామానికి చెందిన న్యాత రాజయ్య జ్ఞాపకార్థం గర్జనపల్లి అంగన్వాడీ మొదటి సెంటర్‌కు తండ్రి జ్ఞాపకార్థం వారి కుమారులైన రాజేందర్, రాజశేఖర్, రంజిత్, వినోద్ రూ.10వేల విలువైన టీవీని శుక్రవారం వితరణ చేశారు. అంగన్వాడీ టీచర్ నలిమేటి సుశీల, కార్యదర్శి వెంకటేశ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బుచ్చగారి రాకేశ్‌గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

ముస్తాబాద్: వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మండల వ్యవసాయాధికారి దుర్గరాజు శుక్రవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ, సన్న, చిన్నకారు రైతులకు 40 శాతం రాయితీపై పనిముట్లు అందజేస్తామన్నారు. బ్యాటరీ, పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, కల్టివేటర్లు, పవర్‌టిల్లర్, స్ట్రాబెలర్ వంటి పనిముట్లను అందజేస్తామని అన్నారు. ఈనెల 23 లోగా దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, 2 ఫొటోలతో ఏఈవోలకు దరఖాస్తు అందించాలని సూచించారు.

వేములవాడలో కూల్చివేత పనులు



వేములవాడ: పట్టణంలో ప్రధాన రోడ్డు వెడల్పులో భాగంగా రాజన్న ఆలయం ఎదుటున్న పాత భవనాన్ని కూల్చివేసేందుకు జేసీబీ భవనం ఎక్కి మరీ పనులు చేపడుతోంది. రాత్రివేళల్లో జనాలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చేపట్టిన ఈ పనులను భక్తులు, స్థానికులు ఆసక్తిగా చూడసాగారు. భారీగా మట్టి, రాళ్లను తొలగిస్తూ.. సంవత్సరాలుగా నిలిచిన ఇటుక గోడలను ఒక్కొక్కటిగా కూలుస్తోంది. భవనం వెనకభాగంలో పాతకాలపు పెయింటింగ్ ప్రకటనలు, మసకబారిన అక్షరాలు కాలానికి సాక్ష్యాల్లా నిలిచాయని జనం ముచ్చటించారు. పాతది చెరిగిపోతూ కొత్తదానికి మార్గం సుగమమవుతున్న క్షణాన్ని జనాలు చర్చించుకున్నారు. గతం కూలి భవిష్యత్తు రూపం దాల్చుతున్న వేళ అని, ఇటుకల కింద దాగిన నగర చరిత్ర అని, కాలం కూల్చిన గోడలు జ్ఞాపకాల మట్టిగా మిగులుతున్నాయని చెప్పుకున్నారు. పాత వీధి రూపం దాల్చబోతుందని, పాతదానికి వీడ్కోలు, కొత్తదానికి స్వాగతమంటూ సంబరపడిపోతున్నారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం


ఇన్సూరెన్స్ కార్డులు అందిస్తున్న రామారావు

తంగళ్లపల్లి: సమాజంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైందని, ప్రజల సమస్యలను వార్తల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. శుక్రవారం మండల జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేశారు. రూ.15లక్షల పోస్టల్ ఇన్సూరెన్స్ తన సొంత ఖర్చులతో సంవత్సర కాలానికి కల్పించానన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, సీనియర్ జర్నలిస్టులు సామల గట్టు, జలగం అనిల్‌కుమార్, వెంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణానికి నోటీసులు

ముస్తాబాద్: ఆవునూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణానికి నోటీసులు జారీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి దుర్గరాజు శుక్రవారం తెలిపారు. యూరియా విక్రయాల్లో సరైన రికార్డులు పాటించలేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న దుకాణం యజమానికి నోటీసులందించామని అన్నారు. లైసెన్స్ ఎందుకు రద్దు చేయొద్దో 2 రోజుల్లో తెలపాలని నోటీసులిచ్చామన్నారు.



అపూర్వ సమ్మేళనం

గంభీరావుపేట: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ 1982, ఇంటర్మీడియట్ 1983–84లో చదువుకున్న విద్యార్థులు శుక్రవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 40 ఏళ్ల తర్వాత ఒకే చోట కలిసిన వారు గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగారు. ఇంటర్ వరకు చదివి ఉన్నత స్థానంలో ఉన్న ఐపీఎస్ అధికారి భూక్య రాంరెడ్డి దంపతులను సన్మానించారు.

కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన సభ్యులు

బోయినపల్లి: తడగొండ గ్రామ శ్రీరేణుక మాత గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా నాగుల ప్రశాంత్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా నేరెళ్ల అనిల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల తిరుపతిగౌడ్, కోశాధికారిగా ఉయ్యాల బాలాజీగౌడ్, కార్యదర్శిగా జాగిరి లక్ష్మీపతిగౌడ్ ఎన్నికయ్యారు. మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ..

బోయినపల్లి: దేశాయిపల్లి గ్రామంలో శుక్రవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మడిశెట్టి గంగయ్య, గౌరవ అధ్యక్షుడిగా బుర్గు మోహన్, ఉపాధ్యక్షుడిగా కొంకటి దిలీప్, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి సుధాకర్, కోశాధికారిగా బత్తిని అనిల్, సభ్యులుగా కట్కూరి ఆంజనేయులు, కుర్మ రవి, మనోహర్, ముత్తయ్య తదితరులు ఎన్నికయ్యారు.

ఆర్థిక చేయూత

గంభీరావుపేట: తోటి స్నేహితురాలు ఇటీవల మరణించడంతో ఆమె పిల్లల కోసం మిత్రులు రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–06లో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల మృతిచెందిన సరిత కుటుంబానికి అండగా నిలిచారు.

పరామర్శ



వేములవాడరూరల్: జయవరం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంర్ద్యాల నాగరాజు తల్లి ఇటీవల మరణించగా.. సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. మణిగౌడ్, మధు, ప్రభాకర్, మల్లేశం, బాపురావు, బక్కయ్య, పర్వేజ్, రాజశేఖర్, బుచ్చన్న తదితరులున్నారు.

నగదు పురస్కారం అందజేత


రేణుశ్రీకి నగదు పురస్కారం అందిస్తున్న అధ్యాపకులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత విద్యాసంవత్సరం 980 మార్కులు సాధించిన జోగం రేణుశ్రీకి ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, అధ్యాపకుల బృందం రూ.4వేలు అందజేసి ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రటరీ వసుంధర రూ.1,116 పురస్కారం పంపించినట్లు తెలిపారు.

కోనరావుపేట: ధర్మారం ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. జశ్వంత్‌కు రూ.5వేలు, మనూషకు రూ.2వేలు, సందీప్‌కు రూ.2వేల చొప్పున రంగనాయకుల కిరణ్ తండ్రి జ్ఞాపకార్థం అందజేశారు. పాఠశాలకు రూ.35వేల విలువైన వాటర్ ప్యూరిఫైర్ అందించారు.

సన్మానం


రైతులను సన్మానిస్తున్న గ్రామస్తులు, అధికారులు

ముస్తాబాద్: సేవాలాల్‌తండాలో ఆదర్శ రైతులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. వరి ఉత్పత్తిలో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా ఇతర పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలిచిన లకావత్ శ్రీనివాస్, కట్ల హన్మయ్యను శాలువాలతో సన్మానించినట్లు కార్యదర్శి రమేశ్‌నాయక్ తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్ మున్యానాయక్, నాగరాజునాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో గాయాలు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో బీజేపీ నాయకుడు లింగమ్మగారి భాస్కర్‌పై వీధి కుక్క దాడి చేయడంతో గాయాలపాలయ్యాడు. ఉదయం తన దుకాణం దగ్గరికి వస్తుండగా.. మార్గమధ్యలో వీధి కుక్క వెంబడించి మోకాలు, తలపై దాడి చేసి గాయపరిచింది.